


# మూడో మనిషి



**- కాకాని చక్రపాణి**

కథల పోటీలో తృతీయ బహుమతి పొందిన కథ

**ఓసారి నేను మహా విషాదంలో పడిపోయాను. ఆత్మహత్య తప్ప మరి గత్యంతరం లేదనిపించింది. మంగళగిరిలో బస్సెక్కి ప్రకాశం బేరేజీ దగ్గర దిగి కృష్ణలోకి దూకితే మరి స్వర్గమే. బస్సెక్కుదామని బస్ స్టాండులో నిల్చున్నాను. నా పక్కన నిల్చున్న మనిషి- అతని వయస్సు ఇదమిత్థంగా చెప్పలేము- యాభై, అరవై ఉంటాయేమో- "ఎక్కడికెళ్తున్నావ్?" అని అడిగాడు.**

నేనేం జవాబు చెప్పలేదు. అయితే సమాధానం రాకపోతే ఊరుకునే శాల్తీ కాదు అది. "ఏందీ బదులు చెప్పవ్! ఇనబడ్లేదా ఏంది?" అన్నాడు.

"నీకెందుకయ్యా నేనెక్కడకెళ్తే? నీ పని నువ్వు చూసుకో" అన్నాను, కసర్తున్నట్టే.

"అదేం మాట! నువ్వు మనుషుల్లో ఒకడివి కాదా ఏంది? తిక్క మనిషివి లాగుండావే!"

"అవును, తిక్కమనిషినే. నాతో మాట్లాడక!"

అతనేమనుకున్నాడో రెండుక్షణాలు మాట్లాడలేదు. ఆ తర్వాత, "ఈ బస్సు ఎక్కడొస్తాదో?"అని "పాపం! ఏందో దిగుల్లో ఉన్నట్టుండావు. పద, ఓ టీ తాగి, బీడీ ముట్టిద్దాం" అన్నాడతను, నా చేయి పట్టి లాగుతూ.

"ఏయ్! నా చేయి వదులు. నీ టీ వద్దు, నీ బీడీ వద్దు. నన్నిలా వదిలెయ్!"అన్నాడు ఛీదరించుకుంటూ.

"మొగమాటం మనిషివిలా ఉండావు. ఉండు, నేనే ఓ కప్పు తెచ్చిస్తాను. ఈలోగా ఈ బీడీ ముట్టించు" అంటూ నా చేతిలో ఓ బీడీ కట్టా, అగ్గిపెట్టా పెట్టి, దగ్గరిలో ఉన్న కాఫీ కొట్టుకెళ్ళాడు.

'శనిలా దాపురించాడు. నా చావు నన్ను చావనిచ్చేట్టు లేదు. వీణ్ణించి ముందు తప్పించుకోవాలి'అనుకుంటూ నేను రోడ్డు పట్టాను. ఎక్కువ దూరంపోలేదు. రైల్వే క్రాసింగు దాటానేమో. నా వెనుకగా ఓ షేరింగ్ ఆటో ఆగింది. అందులోంచి దిగాడు, నా శనిగాడు.

"ఏందీ, పారిపోయి వచ్చావు! ఓటల్లో టీ తీసుకొచ్చి చూసినా, నువ్వు అయిపు లేవు. బస్సు రాలేదు. సరేనని ఈ ఆటోలో పడి వచ్చినా, సరేనబ్బా, అట్ల చెప్పకుండ వస్తే ఎట్ల? బెజవాడ దాకా నడుద్దామన్న ఆలోచనే? పద, నేనూ నీతోపాటే వస్తా. నాకూ నడవటమంటే సరదా" అన్నాడతను, నేను కనబడినందుకు మహదానందపడిపోతూ, అతన్ని చూడగానే నా వంటికి కారం రాచుకున్నట్లయింది.

"ఎవరు నువ్వు? నావెంటెందుకు పడ్డావు?" అనడిగాను గదమాయిస్తున్నట్టు.

"నా పేరు అనంతయ్య. అక్కడ నీ గొడుగు వదిలేసి వచ్చావు కదా! నీకది ఇద్దామనే ఇక్కడ దిగినా"అన్నాడు గొడుగు నావైపు చాచుతూ.

"నేనే గొడుగూ వదిలేసి రాలేదు, ఫో, ఫో..."

"పోన్లే, ఎండలో ఏ మంచాడో మనకోసం వదిలెళ్ళినట్టున్నాడు. దీని కిందకు రా, చల్లగా ఉంటుంది."

కృష్ణలోకి దూకితే ఇంక అంతా చల్లనే! ఈ బతికే గంట, గంటన్నరలో ఎండకు దడవాల్సిన పనేముంది! అతన్ని పట్టించుకోకుండా నామానాన నేను నడవసాగాను. ప్రారబ్ధకర్మ పట్టిపీడిస్తూనే ఉంటుంది, అతనేదో చెప్తూనే ఉన్నాడు.

"ఏందట్లా మూగనోము పట్టావు! కబుర్లు చెప్పుకుంటూ నడిస్తే, ఇట్టే కాలం గడచిపోతుంది. నేనో పొడుపు కత పొడుస్తా, చేతనయితే ఇప్పు- 'బూమాతకు ముద్దుబిడ్డ, ఆకాశపు జున్ను గడ్డ, రాత్తిరేళ రాచరికం, పగలయితే పేదరికం'- ఏందదీ?"

"ఏందట్లా మూగనోము పట్టావు! కబుర్లు చెప్పకుంటూ నడిస్తే, ఇట్టే కాలం గడచిపోతుంది. నేనో పొడుపు కత పొడుస్తా, చేతనయితే ఇప్పు- 'బూమాతకు ముద్దుబిడ్డ, ఆకాశపు జున్నుగడ్డ, రాత్తిరేళ రాచరికం, పగలయితే పేదరికం'- ఏందదీ?"

సమాధానం చెప్తే అతను పెట్రేగి పోవచ్చు. అందుకే నేనేం మాట్లాడలేదు.

"ఓర్నీ, ఇది తెలీదా? చందమామయ్యా! పోన్లే, ఇది చెప్పు- 'తెల్లటి పొలములో నల్లటి విత్తులు, చేతితో చల్లటం, నోటితో ఏరుకోటం'. "

నా మౌనం అతన్ని నిరుత్సాహపర్చలేదు. మహా ఉత్సాహ స్రోతస్సు ఉన్న మనిషిలా ఉన్నాడు.

"ఇది కూడా తెలీదా? 'పుస్తకం.'సరే, చదూకున్న మనిషిలా ఉన్నావు, ఏం చదివావేం?"

"ఏదో, వానాకాలం చదువు చదివాలే!"

"ఆ మాటనకు! ఆ ముగం చూస్తంటే తెలవటంలా? పెద్ద చదువే చదివుంటావు! సర్లే, నువ్వు చెప్పవు గానీ, ఇందాకిచ్చిన ఆ బీడీ కట్టా, అగ్గిపెట్టా బయటికి తీ. ఓ దమ్ములాగుదాం."

★ చంద్రప్రభావటీ 500 మి.గ్రా. చందనాసవము 30మి.లీ రోజుకు మూడుసార్లు వంగ భస్మము 250మి.గ్రా.
+ శుద్ధ శిలాజిత్ 250 మి.గ్రా. తేనెతో కలిపి రోజుకు మూడుసార్లు సేవిస్తే మూత్రాఘాతము తగ్గుతుంది.
ఇంటి వైద్యం

"నా దగ్గర్లేవు. ఎప్పుడో పారేశా. నేను పొగ తాగను."

"ఏం మనిషివయ్యా! బతుకులో సగం సుకం నాశనం చేసుకున్నావే! పోన్లే, కిళ్ళీబడ్డీ వస్తే కొనుక్కుందాం."

తోవలో ఏదో కంపెనీ వచ్చింది. అన్నట్టే, అక్కడున్న కిళ్ళీబడ్డీలో బీడీ కట్టా, అగ్గిపెట్టా కొన్నాడతను. తనో బీడీ ముట్టించి, నాకోటిచ్చాడు. నేను వద్దన్నా వినలేదు. ఓ బీడీ నా నోట్లో పెట్టి, ముట్టించాడు. ఎలా సాగుసుగా గాలి లోపలకు పీల్చాలో బోధించాడు. తప్పుడు పన్లన్నీ చెయ్యాలన్నంత మొండితనం ఏర్పడింది నాకు. ఓసారి దగ్గు వచ్చింది. "బయ పడకు. అలవాటయి పోతుంది" అని అతను భరోసా ఇచ్చాడు.

"బతుకు మనమనుకున్నట్టు సాగదు. ఓ పాలేమైందంటే, మా ఇంటికి నా పెండ్లాం బావనంటూ ఓ మనిషొచ్చాడు. అప్పటికి మా పెళ్ళయి మూడేళ్ళుకూడా నిండలేదు. మాకు ఏణ్ణర్ధం వయసున్న కూతురు. 'నీ పెండ్లికి నేను రాలేకపోయినానే'అంట్లూ, డబ్బు బాగా కర్సు పెట్టి, భారీ సారె తీసుకొచ్చాడు. నాకూ, నా పెండ్లానికీ ఆడంటే మంచి అభిప్రాయం ఏర్పడింది. ఆ పిదప వచ్చినప్పుడల్లా ఏవో కానుకలు పట్టుకువచ్చేవాడు. మొదట్లో నెలకోతూరి వచ్చేవాడు, ఆ తర్వాత వారంవారం రావటం సాగించాడు. నా పెండ్లాం ఆడంటే పెద్ద భ్రమలో పడిపోయింది. నేను పెద్ద చవటలా కనపడ్డాను దానికి. ఉన్నట్లుండి ఓనాడు అది ఆడితో లేచిపోయింది..."

"మరేం చేశావు?" అడిగాడు, కుతూహలం పట్టలేక.

"మొదట్లో ఆళ్ళని ఎతికి పట్టుకుని నరికి పారేద్దామనిపించింది. రెండు, మూడునెల్లు తిండీతిప్పల్లేండా ఎతికినా కూడా. ఆనక ఆవేశం చల్లారినాక, నాకన్పించింది- తప్పు నా దగ్గర పెట్టుకుని ఆళ్ళననటమెందుకని."

"నువ్వేం తప్పు చేశావు?"

"ఆడు తెచ్చే కానుకల్ని నేను మొదట్లోనే కాదంటే, ఇంత ఆపత్తు వచ్చుండేది కాదు. ఇంట్లోకి వస్తువులు, డబ్బు వస్తోంది కదా అని సంబరపడ్డా కానీ, కొంప ముంచుతున్నాడన్న ఆలోచన నాకు రాకుండె. నా పెండ్లాం అమాయకప్పక్షి! ఆడు కంత్రీవోడు. ఇప్పుడు ఆడ్నీ, దాన్నీ చంపిపెయోజనమేంది? ఈడ నాపిల్ల అనాద అయిపోతాది..."

అంతలో తాడేపల్లి వచ్చింది. చెయ్యి పట్టుకుని నన్ను ఓ కాకా హోటల్లోకి తీసుకెళ్ళాడు. వద్దన్నాకొద్దీ ఓ ప్లేటు పకోడీ కూడా తినిపించాడు. "తినబ్బా! మొగమాట పడతావేంది? నీ అయ్యే అనుకో. నా వయసు ఎంతనుకుంటున్నావేంది? డెబ్బై రెండు."

ఇంక నేను మొహమాటం వదిలేశాను. హోటలు బయట అరుగుమీద కూర్చుని అతనిచ్చిన బీడీ ముట్టించాను. ఆ సమయంలో నా కొలీగ్స్, సబార్డినేట్స్‌లో ఎవరన్నా చూస్తే వాళ్ళ మతిపోయి ఉండేది.

బయలుదేరాం. బతుకు పయనంలో ఎక్కడా ఆగటానికి వీలులేదు. బస్సు ఎక్కి వెళ్ళాలన్న ఆలోచన ఇద్దరిలో ఎవరికీ కలుగలేదు.

అనంతయ్య ఏదో చెప్తున్నాడు. అతను చెప్పే మాటలు నా చెవిన బడలేదు. అచ్చంగా నేనూ ఇలాంటి సమస్యనే ఎదుర్కొన్నానప్పుడు.

విజయవాడలోని ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖకు అధిపతిని నేను. అంతా సిటివో అంటారు. నిక్కచ్చి మనిషినినని నాకు పేరు. లంచం ఇచ్చి పని జరిపించుకోవాలని చూసే మనుషుల పట్ల నేను కఠినంగా ప్రవర్తించేవాడిని. నా క్రింది అధికారి- ఎసిటివో చలపతి నన్ను,



**డాక్టర్ కాకాని చక్రపాణి**

ఇంగ్లీషు, ప్రాచీన భారత చరిత్రలో పిజి. తెలుగు కాల్పనిక సాహిత్యంపై సోమర్ సెట్ మామ్ ప్రభావం అన్న అంశంపై పరిశోధన. గత మూడు దశాబ్దాలుగా విద్యార్థులకు ఆంగ్లబోధన.

పన్నెండు నవలలు, మూడు కథా సంకలనాలు, ఇంకా అనేక అనువాద రచనలు. ఇదీ క్లుప్తంగా నా పరిచయం.

కథల పోటీలో నా కథను మూడో బహుమతికి ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు

**రచయిత చిరునామా:**

డా. కె.చక్రపాణి,
6-1-149/10, ఫ్లాట్ నెం.101,
విశ్వంభర అపార్ట్‌మెంట్స్,
పద్మారావునగర్, సికింద్రాబాద్- 500 025.

నా నిజాయితీని మెచ్చుకుంటూండేవాడు. ఎవరైనా మెచ్చుకుంటే సంతోషపడి పోవటం నా బలహీనత. ఓసారి నా కొడుకు పుట్టినరోజున అతన్ని ఆహ్వానిస్తే, కానుక అంటూ చాలా ఖరీదయిన ఉంగరం తీసుకువచ్చాడు. ఏ వందో, రెండువందలో పెట్టి తీసుకువస్తే అభ్యంతర పడాల్సిన అవసరం ఉండదు. కానీ ఇది రెండు, మూడు వేలయినా అవుతుంది. బతుకు హాయిగా గడపగలిగే జీతం వస్తుంది నాకు. ఇలాంటి కానుకల ప్రలోభం నా కుండకూడదు. పిల్లవాడి పుట్టిన రోజు కానుక అని నేను మనసుకు నచ్చచెప్పుకున్నాను, వద్దని చెప్పి అతని మనసు బాధపెట్టలేక.

మరోసారి, "చాలా చీప్‌గా వస్తోంది, గురూగారూ డీలర్ మనకు తెల్సినవాడే"అంటూ, నేనడక్కుండానే, ఓ పెద్ద కలర్ టి.వి. తెచ్చిపెట్టాడు ఇంట్లో. అది చూసి మా ఆవిడ ఎంతో ముచ్చటపడి పోయింది. ఆమె సంతోషం చూసి నేనేమనలేకపోయాను.

"ఇప్పుడు ఎంత కట్టాలయ్యా!"అని అడిగాను.

"దానికిప్పుడు వర్రీ కాకండి, గురూగారూ! నేను చూసుకుంటాగా" అన్నాడు.

అతనే చూసుకున్నాడు. నేను పైన ఇచ్చింది లేదు. ఆరోజుల్లోనే ఇరవై వేలు చేసే టి.వి. అప్పనంగా వచ్చి ఇంట్లో పడింది. అలా అలా వస్తువులు వచ్చి ఇంట్లో పడుతున్నాయి. ఏ కొత్త గాడ్జెట్ మార్కెట్‌లోకి వచ్చినా, ఫోను చేసి, "హలో చలపతిగారూ! కొత్తగా మార్కెట్‌లోకి మిక్సీ వచ్చిందంట! ఆయన డబ్బులిస్తారు. తెప్పించి పెట్టండి"అని చెప్పేది మా ఆవిడ. ఆరోజు సాయంత్రానికల్లా ఆ వస్తువువచ్చి మా ఇంట్లో వాలేది.

మొదట్లో "ఎంతయిందయ్యా?"అని మాటవరుసకడిగేవాడిని. ఆ తర్వాత అదికూడా మానుకున్నాను.

మామధ్య చనువు బాగా పెరిగింది. మొహమాటపెట్టి ఫైళ్ళపై సంతకాలు చేయించే స్థాయికి ఎదిగింది. అందుకు ఫలితమేమిటో నాకు తెలియక పోలేదు. తెలిసినవాళ్ళకు, మొహమాటస్తులకు సాయం చేస్తున్నాడనుకున్నా కానీ, ఈ చనువు దుర్వినియోగం చేస్తున్నాడనీ, డబ్బు చేసుకుంటున్నాడనీ భావించలేదు. సాన్నిహిత్యం కళ్ళపై పొరలు కమ్మేట్టు చేస్తుంది.

నాలుగురోజుల క్రితం మా అక్కకు ఒంట్లో బాగాలేదని తెలిస్తే, చూసి రావాలని మద్రాసు(ఇప్పటి చెన్నై) వెళ్ళాను. వెళ్ళిన మర్నాడు, నా స్టెనో రామారావు నాకు ఫోనుచేసి చెప్పాడు- "చలపతిగారు లక్ష రూపాయలు లంచం పుచ్చుకుంటూండగా ఏంటీ కరప్షన్ వాళ్ళు రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నారు. వాళ్ళ ప్రశ్నలకు జవాబు చెప్తూ, మీరు పెద్ద కరప్ట్ ఆఫీసరనీ, మీ బలవంతంవల్లనే తనకు లంచం పట్టక తప్పటంలేదనీ, అందులో సింహ భాగం మీకే సమర్పించుకోవాలనీ చెప్పాడు. ఒకటి, రెండు రోజుల్లో మీ ఇంటిపైనా రైడ్ చెయ్యొచ్చని అంటున్నారు" అని.

రామారావు నమ్మకస్తుడు. అతని మాట విశ్వసించక తప్పదు. మా ఊరి వాడతను. నాకతనంటే ఎంతో అభిమానం. అతనూ అలానే వుండేవాడు. ఇంటికొస్తూ పోతూ ఇంటిమనిషిలా మెసలుకునేవాడు.

మా అక్క పరిస్థితి అంత బాగాలేకపోయినా నేను మద్రాసులో ఉండలేకపోయాను. విజయవాడకు బయలుదేరాను. ట్రయిను తెనాలి చేరేసరికి మధ్యాహ్నం మూడయింది. విజయవాడ వెళ్ళబుద్ధిపుట్టలేదు. నా కళ్ళ ఎదుటే నా ఇంటిని వాళ్ళు సోదాచేస్తూ వుంటే నేను భరించలేను. మంగళగిరిలో నా సన్నిహిత మిత్రుడింటికి వెళ్దామనుకున్నాను. తెనాలిలో దిగి బస్సులో మంగళగిరి వచ్చాను. బస్సు దిగాక వాడింటికీ వెళ్ళబుద్ధి కాలేదు. అక్కడనుండి పారిపోవాలనిపించింది. పరువు పోకుండా కాపాడుకోవాలంటే ఈ లోకాన్నుండే పారిపోవాలి. ఇప్పుడింత ఆదరించే మిత్రులు, బంధువులు రేపు నేను లంచగొండినని నిర్ధారణ అయ్యాక, ముఖంచాటేయరన్న నమ్మకం లేదు. నా పెళ్ళాం, పిల్లలు నోటితో ఏమనకపోయినా, చూపుల్తో నన్ను దోషిగా నిలబెట్ట వచ్చు. అందుకే ఈ అంతిమ ప్రయాణం. బస్సు దొరికితే అరగంటలో విజయవాడలో ఉండవచ్చు. అలా ఓ గంటసేపు వీధుల్లో తిరిగితే చీకటి పడుతుంది. బ్యారేజీ కొచ్చి కృష్ణలో దూకేస్తే, ఇంక పరువుప్రతిష్ఠల ప్రసక్తి ఉండదు...

"ఏందయ్యోవ్? ఎక్కడున్నా? నా మాటలు చెవినబడ్డాయా?"అని అనంతయ్య అరిచేటప్పటికి నేను ఈ లోకంలో పడ్డాను. "చద్దామనుకున్నాను నేను కష్టంలో ఉన్నప్పుడు, దేవుడు నా కాడకొచ్చాడు" అన్నాడు.

"ఎవరూ, దేవుడా?"

"మా నాయన! మరి దేవుడెట్లా వస్తాడనుకున్నా? మనిషి రూపంలోనే వస్తాడు. మా నాయనకు, నాకు ఎప్పటినుండో పడేదికాదు. ఎకరం పొలం అమ్మి చెల్లి పెళ్ళికని డబ్బు ఇంట్లో పెడితే, నేనది ఎత్తుకెళ్ళి సర్దాలకి ఆరతికర్పూరం జేసినా, డబ్బు అయిపొయ్యాక ఇంటి కెళ్తే, తిట్టి ఎళ్ళగొట్టాడు. నేనాయన్ని తిరిగి కొట్టబోయినా. పక్కనున్నోళ్ళు పట్టుకుని నన్ను బయటికి తోశారు. పదిహేనేండ్లు ఆయన నా ముగం చూసింది లేదు. ఎట్లా తెలిసిందో- వచ్చాడు మా నాయన, ఏ లోకానున్నాడో, పాపం! 'చచ్చి ఏం సాధిస్తావు రా ఎదవకానా! బతకటం మొగతనం రా'అని నాకు ఇతవు బోధించాడు. 'ఇంత నగుబాటయ్యాక బతికేం లాభం. ఈదిలో తలెత్తుకోలేని బతుకయినాది'అన్నాను. 'ఎన్ని అవమానాలు బరించయినా బతకాలిరా, కొడకా! చచ్చేవోడు పిరికోడు. కొయ్య గుర్రం ఎగరా వచ్చు. ఇప్పటి నగుబాటు బతుకు, రేపు కాగడాలా ఎలుగు నింపే బతుకూకా వచ్చు. ఈ బొందిపోయాక, తరవాత ఉండేదేందో ఎవరికీ తెలవదు. కనుక బతకాల' అని చెప్పాడు మా నాయన. (మిగతా 27వ పేజీలో)



ఇంటి వైద్యం

★ గోక్షుర, శతావరీ (పిల్లిపీచర) ఆముదపువేళ్ళు (ఏరండ మూలము) తృణపంచ మూలాలు మొదలైనవి సమంగా కలిపి చక్కగా కషాయం కాచి 30మి.లీ. రోజుకు మూడుసార్లు సేవిస్తే మూత్రాఘాతమునందు ఉపయుక్తం.

(19వ పేజీ తరువాయి)

నన్ను చావనివ్వలేదు. నేను బతుకుతానన్న దీమా కలిగిందాకా నన్నిడిచి పెట్టి ఎళ్ళలేదు. ఆపైన, పిల్ల గుదిబండలా వుండె. తల్లిలా నేను దాన్ని వదిలెయ్యలేకపోయాను. అవమానాలు పడ్డాను...''

ఓ బీడీ ముట్టించి, నాకొకటి ఇచ్చాడు. ''ఏ పనయినా బాగా ఆలోచించి చెయ్యాలి. ఆవేశంలో ఆళ్ళని మట్టుపెట్టి ఉండేవాడిని. అట్టాంటప్పుడే మూడోమనిషి అవసరం ఉంటుంది...''

''మూడోమనిషి ఎవరు?'' అడిగాను.

''బుద్ధున్నోడు. ఇద్దరు కొట్టుకు ఛస్తున్నారు. ఆవేశంలో బుర్ర పనిచెయ్యదు. ఒకడు చస్తాడు, ఇంకోడు జైల్లో పడతాడు. పెళ్ళాం, మొగుడు కీచులాడుకుంటున్నారు. ఇడిపోతారు. ఇట్టాంటి సందర్భాల్లోనే మూడోమనిషి అవసరం. ఆడే దేవుడి ప్రతినిధి. ఆడే మనకు తెలీకుండా మన ఎంటే ఉంటాడు. కష్టాల్లో మనకు సలా ఇస్తుంటాడు. కానీ మనమే ఇన్పించుకోం.''

నడుస్తూ మేం ప్రకాశం బేరేజీ దాకా వచ్చాం. ''నేనో మాట చెప్తాను, ఇను. ఇయ్యాల రేత్రికి సీతానగరంలో ఉందాం. రేపు బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నాక నీతోవ నీది, నాతోవ నాది.'' నేను సరేనన్నాను.

అతను సీతానగరంలో ఓ ఇంటికి తీసుకెళ్ళాడు. తలుపు తాళంతీస్తూ. ''ఆకలేస్తా ఉందా? అన్నం పడేస్తా'' అన్నాడు.

''ఇప్పుడేం తొందరలేదు. ఓ బీడీ ఇవ్వు, తాగుదాం'' అన్నాను. అతన్నేమడగటానికీ సంకోచం కలగలేదు.

నాకు బీడీ కట్ట, అగ్గిపెట్ట ఇచ్చి, అలమారులో వున్న తేగలకట్ట తీసుకుని, ''పద, కృష్ణ ఒడ్డున కూర్చుందాం''అన్నాడు. కొంతదూరం పోయాక, ''అదుగో, ఆ ఇసుక తిన్నెమీద కూర్చో. నేనిప్పుడే వస్తా. ఈ తేగలు నీతో పట్టుకెళ్ళు''అంటూ పక్క వీధిలోకి తిరిగి మాయమయ్యాడు.

నేను బీడీ ముట్టించి నడవసాగాను. పైన గుళ్ళో కొబ్బరి చిప్పలు తినటానికి అలవాటుపడిన కోతొకటి తేగలకోసం నావెంట పడింది. అది తేగలకెలా అలవాటు పడిందో? నేను దాన్నుండి తప్పించుకోటానికి పారిపోసాగాను. అది నా వెంట పడసాగింది. నేను వేగం పెంచినకొద్దీ అదీ వేగం పెంచింది. క్షణంలో అది నా మీదకు లంఘించి నా చేతిలోని తేగలనందుకునేదే. అంతలో అనంతయ్య ఎక్కడనుండో ఊడిపడ్డాడు. రాయి తీసి విసరే సరికి అది తోకముడిచి పారిపోయింది. ''తేగలు చూస్తే వదిలి పెట్టదది. నేనే అలవాటు జేసినా''అన్నాడు అనంతయ్య నవ్వుతూ.

నదికి సమీపాన ఇసుక తిన్నెమీద తిష్ఠవేశాం. మాఘ మాసం చివరి రోజులు. ఎండలు మాడ్చటం మొదలెట్టాయి. బేరేజినుండి నీళ్ళు వదలటంలేదు. సంచీలో నుండి రెండు సారా సీసాలు తీశాడు అనంతయ్య. వాటిని చూస్తూనే, ''నాకలవాటు లేదు. నువ్వు తాగు''అన్నాను.

''తాక్కుండా అలవాటెట్టవుద్దీ? ముందో గుటకేసుకు చెప్పు. ఆ తర్వాత మాట్లాడుకుందాం.''

ఇంక నేనతనితో వాదించదల్చుకోలేదు. రేపు చచ్చేవాడికి నీతి నియమాలేమిటి? అన్నీ తినాల్సిందే, తాగాల్సిందే. తేగల నంజుడు, సారా పానీయం. మహరంజుగా ఉంది. బాటిల్లో ముప్పావుభాగం పూర్తయింది. ఇంక కబుర్లు మొదలయ్యాయి. నేనేం చెప్పానో నాకే తెలీదు.

''సమస్య లేందయ్యా, కోతుల్లాంటివవి. నువ్వు పారిపోతుండేకొద్దీ నీ ఎంట బడ్తాయి. రాయి తీసుకు ఎదురుతిరుగు. పారిపోతయ్యి. ఇందాక కోతి కాలికి బుద్ధిచెప్పలా? నిజానికవి సమస్యలా అని కూడా ఆలోచించం మనం!''



''నిజానికి మనిషికి మరణమంటే భయం లేదు. దుఃఖమన్నా, బాధ అన్నా భయం అతనికి. ఉన్నది పోతుందేమోనన్న భయం... ఈ భయానికి మూలం మనమే. నీ గురించి నువ్వు ఆలోచిస్తున్నప్పుడే అన్ని భయాలూ, ఆందోళనలూ, నీకేమవుతుంది అన్న చింత నిన్ను నిరంతరం దహించివేస్తుంది...

నేనేం సమాధానం చెప్పానో నాకు గుర్తులేదు. అతనేదో చెప్తూనే ఉన్నాడు. సీసాలమీద సీసాలు తాగాం. మగతకమ్మేదాకా తాగాం. ఆ తేగలే ఆనాటి మా ఆహారం. ఒళ్ళు తెలియకుండా తిన్నాం, తాగాం. మత్తెక్కి ఆ ఇసుక తిన్నెలమీదే పడి నిద్రపోయాం.

మర్నాడు నిద్రలేచేసరికి బారెడు పొద్దెక్కింది. నేను లేచి కూర్చున్నాను. అనంతయ్య నదిలో స్నానం చేస్తున్నాడు. ''లేచావా! చూడు. పక్కన పందుంపుల్ల ఉంది. మొగం కడుక్కో తువ్వాలు తీసుకుని స్తానం చెయ్యి. పాణం లేచొస్తాది. లే, లే''అన్నాడతను.

బతుకులో అంతా తీరికే. పందుం పుల్లతో పళ్ళు తోముకుని, టవలు కట్టుకుని నదిలోకి దిగాను. స్నానంలోని సుఖాన్ని అంతలా నేనెప్పుడూ అనుభవించలేదు. విప్పిన బట్టల్ని ఉతికి ఆరేసుకున్నాను గట్టుమీదనుండి అనంతయ్య అరిచాడు'' ఏమయ్యోవ్! అక్కడే ఉండిపోతావా? తిండీ తిప్పలక్కర్లేదా?''అని. వాచీ చూసుకున్నాను. పన్నెండు గంటలయింది. ఇద్దరం కల్సి అతనింటికెళ్ళాం. క్రితం రాత్రి ఆ ఇంటిని నేను గమనించలేదు. నిప్పచ్చరం అలుముకు ఉంది. కానీ, ఇల్లు పరిశుభ్రంగా, పవిత్రంగా కన్పించింది. అక్కడ నీచత్వానికి, అల్పత్వానికి తావు లేదు. చిత్రంగా అతని భాషలోనూ మార్పు కొట్టొచ్చినట్లు కనపడింది. అతనిదిప్పుడు గ్రామ్య భాష కాదు.

''పంచె కట్టుకో, భోంచేద్దాం...'' అరిటాకులో అన్నం వడ్డించాడు. అరటికాయ కూర, పుప్పచారు, మజ్జిగ వ్యంజనాలు. స్పార్టన్ సింప్లిసిటీ!

''అది లేచిపోయాక నేను మళ్ళా పెళ్ళిచేసుకోలేదు. తప్పుడు కొడుకు! నాలుగేళ్ళు వాడుకుని వదిలేశాడు. పుట్టింటి కెళ్ళింది. నాయన తన్ని తగలేశాడు. తప్పక నాదగ్గరకు వచ్చింది. నేనెళ్ళమంటే దానికి క్రిష్ణమ్మే గతి. అవమానంపాలై బతుకు అంతంచేసుకునే దౌర్భాగ్యం ఎవరికీ పట్టకూడదు. నేను దాన్ని ఆ ఆపత్తునుండి కాపాడదామనుకున్నాను. నాతో ఉండమన్నాను. శరీరంతో ఉంది. నాకు అది చేసిన ద్రోహం దాన్ని లోలోపలనుండి హరించేసింది. యేడాది గడవకముందే చచ్చింది...''

భోజనం చేస్తున్నాం. అక్కడ మొహమాటపడటానికీ, సిగ్గుపడటానికీ ఆస్కారం లేదు. అతనికి తన సొమ్మేదో పెడుతున్న భావన లేదు. ఉన్నది తింటానికీ, వాడుకోటానికీ అందరికీ హక్కుంటుందన్నట్టు ప్రవర్తిస్తాడతను. అది నీదా, నాదా అన్న భావన లేదు.

''నిజానికి మనిషికి మరణమంటే భయం లేదు. దుఃఖమన్నా, బాధ అన్నా భయం అతనికి. ఉన్నది పోతుందేమోనన్న భయం... ఈ భయానికి మూలం మనమే. నీ గురించి నువ్వు ఆలోచిస్తున్నప్పుడే అన్ని భయాలూ, ఆందోళనలూ, నీకేమవుతుంది అన్న చింత నిన్ను నిరంతరం దహించివేస్తుంది... చాలాకాలం ఆ వహ్నిలో దగ్ధమయాక, నాకు తెల్సింది. నాచుట్టూ పెద్ద ప్రపంచం ఉందనీ, ప్రతి మనిషీ తనే ఓ ప్రపంచమని భావిస్తాడనీ, భ్రమలో భ్రమిస్తాడనీ తెల్సుకున్నాను... ...''

ఏదేదో చెప్తూనే ఉన్నాడు అతను. సాయంత్రం కృష్ణలో గంటలతరబడి ఈదాం. నేను జీవితంలో ఎప్పుడూ అనుభవించని హాయిని అనుభవించాను. మర్నాడు పొద్దున లేచి, బస్సెక్కి కనకదుర్గమ్మ గుడి మెట్లదగ్గర దిగాం. అమ్మను దర్శించుకున్నాం. అమ్మ ప్రశాంతంగా ఉంది. ఆమాటే అన్నాను అనంతయ్యతో, అతను నవ్వాడు. ''అమ్మ ఎప్పుడూ ఒకటిగానే ఉంటుంది. నీ మనసే ప్రశాంతంగా ఉంది''అని చెప్పాడు.

ఇంక తిరిగి రాబోతుంటే నా స్టెనో రామారావు కన్పించాడు. అతను నన్ను చూసి సంతోషపడిపోయాడు.

''మీకు మద్రాసుకు ఫోనుచేశాను. మీరు వెళ్ళిపోయారని చెప్పారు. అరెష్టయి, అవమానం పాలయిన చలపతి రావుగారు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రాణం పోయేముందు, తన్ను కాపాడుకునేందుకు మిమ్మల్ని ఇరికించ ప్రయత్నించాననీ మేజస్ట్రేటు ఎదుట మరణ వాంగ్మూలమిచ్చాడు. అవినీతి నిరోధకశాఖ వాళ్ళు మీ ఇంటిపై రైడ్ చెయ్యాలన్న ఆలోచనను విరమించుకున్నారు. మీరెక్కడికి పోయారా అని మీ ఇంట్లోవాళ్ళు గాబరా పడిపోతున్నారు. మొన్న పొద్దుననగా మద్రాసులో బయలుదేరినవాళ్ళు ఓరో జల్లా ఏమయ్యారా అని దిగులు పడ్డారు మీ భార్య... ''అని చెప్పసాగాడతను.

అతని మాటలు నాకెంతో రిలీఫ్‌నిచ్చాయి. రైడ్ గురించి నేనేం పెద్ద గాబరా పడలేదన్నట్లు ధ్వనింప చేస్తూ, ''మా బాబాయిగారింటికెళ్ళాలే. నువ్వేమిటీ, ఇలా వచ్చావు? కనకదుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చావా?''

''మీకెలా ఉందో కానీ, ఈకేసు తేలిపోవటంతో నా మనసు తేలికయిపోయింది. మీలాంటి మంచి మనిషి ఇలాంటి తప్పుడు కేసులో ఇరుక్కోటం నాకెంతో బాధ కలిగించింది. మీరు బయటపడాలని అమ్మకు మొక్కుకున్నారు. మొక్కు తీర్చుకోటానికే వచ్చాను'' అన్నాడతను.

''సరే, నువ్వు వెళ్ళిరా, మా బాబాయిగారు కూడా నాతో వచ్చారు. మేమిద్దరమూ ఇక్కడ నీకోసం వెయిట్ చేస్తాం'' అన్నాను అతనికి నా పట్ల వున్న ప్రేమకు చలించిపోతూ.

''ఎక్కడా మీ బాబాయిగారు?'' అడిగాడతను.

''ఇక్కడే!'' అంటూ పక్కకు తిరిగాను.

అక్కడెక్కడా అనంతయ్య లేడు. ఆ ప్రాంతమంతా వెతికి చూశాం. అతను కన్పించలేదు. ఆరోజే కాదు, మరెప్పటికీ కన్పించలేదు. రెండురోజుల తర్వాత సీతానగరం వెళ్ళానుగానీ ఆ ఇల్లూ కన్పించలేదు, ఆ మనిషీ దొరకలేదు.

బతుకులో ఇంత మానసిక క్షోభ మళ్ళా కలగలేదు. కానీ, గుండె నిండా ఆక్రోశంతో అర్థించినపుడు, మరో అనంతయ్య కనబడేవాడు. అతడే ఆ మూడో మనిషి!

మీకెప్పుడయినా ఆ మూడో మనిషి పరిచయమయిందా?

★



ఇంటి వైద్యం
★ హిమసాగర తైలము/ నవరతన్ తైలము తలకు రాస్తే తల త్రిప్పుట తగ్గుతుంది.